ప్రజాశక్తి

సోమవారం 7 నవంబర్ 2022

8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



ప్రమాదాల హైవే

- కృష్ణలంక వద్ద అధికారుల చర్యలు శూన్యం
- కానరాని బోర్డులు, సిగ్నల్స్
- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక జాతీయ రహదారిపై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానిక కృష్ణలంక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వారధి దగ్గర నుంచి స్వర్గపురి (పిఎన్ బస్‌స్టేషన్ ఎదురు) వరకు మూడు డివిజన్ల పరిధిలో నిత్యం వేలాది మంది రాకపోకలు చేస్తుంటారు. కానీ రహదారిపై ప్రమాదాల నివారణకు అధికారులు మాత్రం ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదు. ప్రమాదకరమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయడం, సిగ్నల్స్ ఏర్పాటు, జిబ్రాలైన్స్ వేయడం తదితర జాగ్రత్తలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. వారం క్రితం బందర్ లాకుల వద్ద నుంచి కృష్ణలంకలోకి వస్తున్న ఒక వ్యక్తి రోడ్డు దాటే క్రమంలో ఒక వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. ప్రమాదం జరిగినప్పుడు అధికారుల హడావుడి తప్ప వాటి పరిష్కారానికి కార్యాచరణ చేయడంలేదు. గీతానగర్ కట్ట, నేతాజి బ్రిడ్జీ, సత్యం హోటల్ సెంటర్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే పిఎన్ బస్‌స్టేషన్ ఇన్ గేటు పాయింట్‌లో బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని, కృష్ణలంక రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారయిందని, దీనిపై చోటు చేసుకుంటున్న ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాస్థాయి రోడ్డు సేఫ్టీ టీమ్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు కృష్ణలంక పోలీసులు వివరిస్తున్నారు. దక్షిణ మండల అసిస్టెంట్ పోలీసు కమిషనర్ (ఎసిపి), నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఎసిపి) జుబేన్, జాతీయ రహదారి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన పరిశీలనలో ఎదురైన అనుభవాలు, ప్రమాదాల చిట్టాను చూసిన ఉన్నత స్థాయి అధికారులు సత్వరమే కృష్ణలంక జాతీయ రహదారి ముఖ్యమైన కూడళ్లు, జంక్షన్ల వద్ద సిగ్నల్స్ పాయింట్స్‌తో పాటు బ్లింకర్స్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు బుట్టదాఖలు అయ్యాయని స్వయంగా పోలీసులే తెలుపుతున్నారు. వారధి నుంచి స్వర్గపురి వరకు ప్రతి పాయింట్ వద్ద ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు ఉదయం, సాయంత్రం పని చేస్తుంటారని, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ పోలీసులుండరని కృష్ణలంక సిఐ దుర్గారావు ప్రజాశక్తికి తెలిపారు. అయితే ట్రాఫిక్ 24 గంటల పాటు రద్దీగానే ఉంటుంది. అటు హైదరాబాద్ నుంచి ఇటు కలకత్తా..లేదా మద్రాస్ రూట్‌కు రాకపోకలు జరిపే భారీ స్థాయి వాహనాల దగ్గర నుంచి ద్విచక్రవాహనాలు, ఫోర్ వీల్లర్స్, బస్సులు, లారీలు, ఆటోలు తదితర వాహనాలు రోజుకు కొన్ని వేలు రాకపోకలు (మిగతా 6లో)



అశోక నివాళి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

పుస్తక రూపంలో ప్రముఖుల చరిత్ర

'అశోక నివాళి దేశీయం-3' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: అభ్యుదయ సాహిత్యం, సాంస్కృతిక, కళలు వంటి రంగాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి, సమాజపుటంచులకు నెట్టబడిన 50 మంది ప్రముఖుల గురించి 'అశోక నివాళి దేశీయం -3' అనే పుస్తక రూపంలో ఎంతో వ్యయప్రయాసాలకోర్చి వెలుగులోకి తీసుకొచ్చిన ప్రముఖ రచయిత సింగంపల్లి అశోక్ కుమార్ కృషి ఎంతో అభినందనీయమని పలువురు సాహితీ వేత్తలు కొనియాడారు. స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో అదృష్ట దీపక్ స్మారక వేదిక పేరుతో ఆలోచన ఆహ్వానం, ఎక్స్‌రే సాహిత్యం, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అశోక నివాళి-3 ఆవిష్కరణ సభ ఆదివారం జరిగింది. ఎక్స్‌రే సంస్థ అధ్యక్షులు కొల్లూరి అధ్యక్షత వహించారు. ప్రముఖ రచయిత, జర్నలిస్టు సర్వజిత్ ముందుగా పుస్తకాన్న ఆవిష్కరించారు. తొలి ప్రతిని రచయిత పుష్పావతి పుస్తక రచయిత అశోక్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్వజిత్ మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో అభ్యుదయ సాహిత్యం, కవిత్వం రంగాల్లో గొప్ప కృషి చేస్తూ వేమన, గురజాడ మొదలు కవులు, రచయితలు, జర్నలిస్టులు తదితర రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సాధించిన 150 మంది గురించి ఇప్పటి వరకు మూడు పుస్తకాల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చిన ప్రముఖ అభ్యుదయ రచయిత సింగంపల్లి అశోక్‌కుమార్‌ను ప్రభుత్వం (మిగతా 6లో)

ప్రారంభం కాని నాడు-నేడు

- ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 38 దళిత వసతి గృహాలు
- రెండో దశ కింద 11 ఎంపిక
- నాలుగింటికి మాత్రమే ప్రతిపాదనలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ప్రభుత్వ వసతి గృహాల్లో నాడు-నేడు ఆధునీకరణ పనులు ఎప్పుడు మొదలు పెడుతారనేది ప్రశ్నార్థకంగా మారింది. రెండో దశ కింద కొన్ని హాస్టల్స్ ఎంపిక చేసినా నేటికీ ఏయే పనులు చేపట్టాలనే దానిపై సరైన అవగాహన రాకపోవడం, దానికి సంబందించిన ప్రతిపాదనలు పూర్తి కాకపోవడంతో పనులు ఎప్పుడు మొదలు పెడుతారు, ఎప్పుడు పూర్తి చేస్తారు, మౌలిక సదుపాయాలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయని అటు అధికారులు, ఇటు పిల్లలు ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 38 సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. వీటిల్లో 32 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయి. ఆరు హాస్టళ్లు మాత్రం అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. మొత్తం 38 వసతి గృహాల్లో 25 ప్రీమెట్రిక్ హాస్టళ్లు కాగా మరో 13 కాలేజీ వసతి గృహాలు. ప్రీమెట్రిక్ వసతి గృహాల్లో 12 బాలికలవి, 13 బాలుర వసతి గృహాలు ఉన్నాయి. 13 కాలేజీ హాస్టళ్లల్లో 6 బాలురవి, ఏడు బాలికలవి ఉన్నాయి. అయితే ప్రభుత్వ భవనాలలో నడుస్తున్న మొత్తం 32 వసతి గృహాల్లోని బాలబాలికలు కలిపి 11 హాస్టళ్లను నాడు-నేడు రెండో దశ కింద ఎంపిక చేశారు. విజయవాడలోని ఒక బాలికల వసతి గృహం, మరో కళాశాల (మిగతా 6లో)

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ

పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.శ్రీధర్





ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.శ్రీధర్ చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకె) ద్వారా ధాన్యం సేకరిస్తామని, రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందిస్తామని తెలిపారు. ఆర్బీకేల ద్వారా కొనుగోలుచేసిన ధాన్యానికి 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తుందన్నారు. ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ సన్నద్ధతపై శ్రీధర్ ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న : ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యం ఎంత?

జవాబు: జిల్లాలో త్వరలోనే వరి కోతలు మొదలవ్వనున్నాయి. ఈ నెల ఏడో తేదీ నుంచి ఆర్బీకేల్లో ధాన్యం విక్రయించుకునేందుకు రైతులకు అవకాశం కల్పిస్తాం. వరి కోతలు మొదలవ్వగానే ధాన్యం సేకరణ మొదలవుతుంది. జిల్లాలో 4 లక్షల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో వరి పంట సాగయ్యింది. 355 రైతు భరోసా కేంద్రాలు ద్వారా 5.20 లక్షల టన్నులు ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్బీకేల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర అందిస్తాం. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 21 రోజుల్లో నగదు జమ అవుతుంది. ధాన్యం సేకరణపై ఇప్పటికే ఆర్బీకేల స్థాయిలో అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.

ప్ర: రైతులకు మద్దతు ధర అందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జ: ధాన్యం సేకరణపై ఇప్పటికే ఆర్బీకేల స్థాయిలో అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాం. దళారులు, మిల్లర్లుకు తక్కువకు అమ్ముకుని రైతులు నష్టపోకూడదు. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా ధాన్యం సేకరిస్తోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్ర: ధాన్యం ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఎంత? నాణ్యతా ప్రమాణాలు ఏమిటి?

జ: కేంద్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2060, కామన్ రకానికి రూ.2040గా ధర నిర్ణయించింది. ధాన్యంలో తేమశాతం 17 కన్నా తక్కువుగా ఉండాలి. వ్యర్థ పదార్థాలు, మట్టి , రాళ్ళు, పెళ్లలు, చెత్త, తాలు చెడిపోయిన గింజలు 1 శాతం, రంగుమారిన , మొలకెత్తిన గింజలు 5 శాతం, పక్వానికి రాని గింజలు 3 శాతం వరకు, ఏ గ్రేడ్ రకం ధాన్యపు గింజలలో 6 శాతం వరకు కేళీలను ధాన్యం సేకరణ సమయంలో ఆమోదిస్తారు.

ప్ర: ధాన్యం సేకరణలో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారా?

జ: పంటలు సాగుకు సంబంధించి ఈ క్రాప్, ఈ కెవైసి పూర్తయ్యింది. రైతు భరోసా కేంద్రాల్లో ఈ క్రాప్ అయిన పంటలకు సంబంధించిన రైతుల జాబితాలను పరిశీలనకు ఉంచారు. ఈ క్రాప్ (మిగతా 6లో)

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ. కమల

ప్రజాశక్తి-చందర్లపాడు

మండల కేంద్రమైన చందర్లపాడులో సిఐటియు కార్యాలయంలో ఆదివారం సిఐటియు చందర్లపాడు మండల అధ్యక్షులు ఎస్.కె మౌలాలి అధ్యక్షతన చందర్లపాడు సిఐటియు 5వ మహాసభ సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఏ కమల పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో, రాష్ట్రంలో, పారిశ్రామిక, వ్యవసాయ నిర్మాణ రంగాలు, చేతివత్తులు దెబ్బతిన్నాయన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఉపాధి కోల్పోయారని అన్నారు. కరోనా కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్ భారత్ నినాదం కార్పొరేట్లకే లాభాలు తెచ్చి పెడుతున్నాయి తప్ప దేశీయ పరిశ్రమలను ఆదుకోవడానికి ఏమాత్రం తోడ్పడటం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ముక్కలుగా చేసి అమ్మాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టి ప్రజలపై మరిన్ని బారాల మోపుతున్నారన్నారు. ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం 9 శాతంకి, విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగా యన్నారు. పాలు, పెరుగు వంటి అన్ని వస్తువులపై, సేవలపై జిఎస్టి ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని, సామాన్య ప్రజల కొనుగోలు శక్తి నానాటికి దిగజారిపోతుందన్నారు. ఉద్యోగ, కార్మికుల ఆర్థిక సమస్యలపై, హక్కులపై సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. .సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభలు విజయ వాడలో నవంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్నారనీ, ఈ మహాసభకు ఆశ వర్కర్లు,మధ్యాహ్న భోజన కార్మికులు, బిల్డింగ్ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా నాయకులు ఎంఎన్ పాత్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎ.కమల

అనంతరం 17 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చందర్లపాడుసిఐటియు మండల కార్యదర్శిగా వేల్పుల ఏసోబు, అధ్యక్షులుగా వి కమల,ఉపాధ్యక్షులుగా టి.రామారావు, జాయింట్ సెక్రటరీగా వి స్వరూప, కోశాధికారిగా జె లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు.12 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, బిల్డింగ్ వర్కర్స్, గ్రీన్ అంబాసిడర్లు,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందిగామ : మైత్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నందిగామ పట్టణ శివారు అనాసాగరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నందిగామ శివారు అనాసాగరం గ్రామంలో మైత్రి సేవా సమితి ఆధ్వర్యంలో విజయవాడ చెందిన యాపిల్ ఆస్పటల్ వారు రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా మైత్రి సేవాసమితి ఫౌండర్ గుండాల బాలాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి మెరుగైన వైద్యం అందాలనే తాపత్రయంతో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. హెల్త్ క్యాంప్ లో భాగంగా జనరల్ చెకప్ తో పాటు బ్లడ్ టెస్ట్, మోకాళ్ళ నొప్పులకు, గైనిక్ మరియు స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 200 మంది పైగా రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదానానికి సూర్యాపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులు మేన వెంకట నరసయ్య, వెంకట నరసమ్మ జ్ఞాపకార్థం మేన వెంకన్న రూ.10116/-లు, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, తిరుమలాపురం గ్రామ కాపురస్తులు కొత్త శ్రీనివాసరావు, శ్వేతా నిత్య శ్రీ లు రూ.10116/- లు విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేషవస్త్రములు అందజేశారు.

రేపు ఆలయం మూసివేత

ఈ నెల 8 వ తేదీ ఉదయం 8 గంటల నుండి చంద్రగ్రహణం కారణంగా శ్రీ స్వామి వారి ఆలయం మూసివేసి మరుసటి రోజు 9 వ తేదీ ఉదయం 10 గంటల సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ అర్చకులు తూమాటి జయ నరసిమ్హాచార్యులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి డి. శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కష్ణానది వరదల కారణంగా గత నాలుగు నెలలుగా చేపల వేట నిలిచిపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న గ్రామంలోని 167 మత్స్యకారుల కుటుంబాలకు ఇబ్రహీం పట్నంలోని గణేష్ ట్రాన్స్పోర్ట్ అధినేత వేములపల్లి విజయ రాంప్రసాద్ బియ్యం కందిపప్పు నూనె చింతపండు వంటి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గ్రామంలో పర్యటించిన సమయంలో మత్స్య కార్మికులు తమ ఇబ్బందులను ఆయన దష్టికి తీసుకువచ్చారు. దీనితో ఆయన స్పందించి తన వంతుగా గ్రామంలోని మత్స్య కార్మికులకు బియ్యం నిత్యవసర వస్తువులను అందజేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల టిడిపి అధ్యక్షులు రామినేని రాజశేఖర్, టిడిపి నాయకులు తాడికొండ రామకష్ణ ,సుంకర విష్ణు కుమార్, రంగు బుచ్చిబాబు, వెలగపూడి రామకష్ణ, జాస్తి శ్రీనివాసరావు, మత్స్య కార్మికుల నాయకులు అబ్రహం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ఆదివారంతో ఐదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా జగ్గయ్యపేటలోని బస్టాండు సమీపంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా, ఫిరోజ్ ఖాన్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, ముసిని రాజ్యలక్ష్మి, బద్దు నాయక్, చారుగుండ్ల కొండా, గోగుల వెంకయ్య, ఉప్పెలి అఖిల్, కౌన్సిలర్లు కొలగాని రాము, వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, కో-అప్షన్ ఖాదర్ బాబు, దువ్వల రామకష్ణ నాయకులు ఎక్సైడ్ భాష, ఎన్ఎస్పి సైదా, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై బహిరంగ చర్చకు వైసిపి సవాల్

ప్రజాశక్తి -నందిగామ : తెలుగు దేశం పార్టీ హయాంలో టిడిపి నాయకులు అవినీతి అక్రమాలకు బహిరంగ చర్చకు రావాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బహిరంగ సవాల్ చేశారు. నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యలకు ఖండిస్తూ ఆదివారం విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మస్తాన్ , నెలకుదిటి శివ నాగేశ్వం ర్రావు, ఆవుల రమేష్ బాబు , కోటేరు సూర్యనారాయణ రెడ్డి ,రాయల జానకి రామయ్య ,నల్లాని కొండలరావు ,నల్లమల్లి మురళి ,బండారు వెంకట్రావులు మాట్లాడుతూ టిడిపి నాయకుల మాటలు గురువింద గింజకు తన కింద నలుపు తెలియదు అన్నట్లుగా ఉన్నాయన్నారు. టిడిపి చేసిన ఏ ఒక్క ఆరోపణలో నిజం ఉంటే మీరు శివాలయం దగ్గర ప్రమాణానికి రమ్మంటే దేరికి పారిపోయారని ఎద్దేవా చేశారు. నందిగామలో ఇసుక, కొండలు, గట్టులు తవ్వటం ప్రారంభించింది ఎవరు? .. గత మీ తెలుగుదేశం పరిపాలనలో కాదా అన్నారు. నందిగామ రామలింగేశ్వర స్వామి భూముల్లో గ్రావెల్ త్రవ్వి అమ్ముకున్నది మీరు కాదా? ఆ భూముల్లో 24 ఎకరాల్లో క్వారీలు పెట్టి గుంతలు పెట్టి మట్టి తవ్వకాలు చేసింది మీ తెలుగుదేశం పార్టీ వారు కాదా ? అన్నారు.ఫ్రీ (ఉచిత) ఇసుక పేరుతో చందర్లపాడు మండలం నుండి హైదరాబాదుకు లారీలు తరలించి కోట్లు సంపాదించారని, నందిగామ నియోజకవర్గంలో ఇసుక దందాలకు శ్రీకారం చుట్టి కోట్ల రూపాయలు ప్రకతి సంపదను దోచుకున్నారన్నారు.

2000 మందికి అన్నదానం

విజయవాడ : తమ ట్రస్ట్ ద్వారా శని, ఆదివారాల్లో గుంటూరు జిల్లా తాడేపల్లి, పాతమంగళగిరిలోని సుమారు 2000 మంది నిరుపేదలకు అన్నదానం, వస్త్ర దానం చేశామని ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ అండ్ మేనేజింగ్ ట్రస్టీ రాసంశెట్టి నందకిషోర్ తెలిపారు. ప్రెసిడెంట్ తనూజారాణి, ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ ఓపెన్ హార్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజానిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలు, తుఫాన్లు, వరదలు వంటివి వచ్చినప్పుడు బాధితులకు అండగా ఉండేందుకు ఆర్థిక సహాయం చేయటంతో పాటుగా దుస్తులు, భోజనం ప్యాకెట్లు, వంట, ఇతర నిత్యావసర వస్తువులు వితరణ చేస్తున్నామన్నారు.

చరిత్ర సృష్టించిన ప్రజాసంకల్ప యాత్ర : ఎంపిపి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : దేశంలోనే చరిత్ర సృష్టించిన యాత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర అని రెడ్డిగూడెం మండల పరిషత్తు అధ్యక్షురాలు రామినేని దేవి ప్రవీణ్యా వీరస్వామినాయుడు అన్నారు. రెడ్డిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, సీనియర్ నాయకులు, రామినేని వీరస్వామినాయుడు, ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- వీరులపాడు : మండలంలోని జయంతి గ్రామంలోని ఎస్‌వీఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్న 1977-1982 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు బాల్య స్మతులు నెమరు వేసుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత ఆత్మీయంగా ఒకరిని ఒకరిని పలకరించుకొని బాల్యంలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించుకున్నారు.

హెల్త్ అలవెన్స్‌లు కొనసాగించాలి

- సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-తిరువూరు

మున్సిపల్, పురపాలక సంస్థలలో ప్రజా విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న హెల్త్ అలవెన్సును తిరిగి వసూలు చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి. వి. కృష్ణ డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఆపార్టీ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ప్రధానవక్తగా హాజరైన డి.వి. కృష్ణ అనంతరం విలేకర్లతో మాట్లాడు తూ మున్సిపల్ కార్మికులకు వేతనాల తో పాటు మెడికల్ అలెవె న్సు, ఇన్సూ రెన్స్ ఇస్తున్నామని ధైర్యంగా ప్రకటించ మేకాకుండా విస్తతంగా ప్రభుత్వం ప్రచారం చేసిందన్నారు. కానీ ఆ అలవె న్సుని ఈఏడాది మార్చి 31 నుండి జులై వరకు తిరిగి ఒకొక్క కార్మికుడి నుండి రూ.36వేలు వసూలు చేయాల ని ట్రజరీలకు ఆదేశాలు జారీచేయటం దుర్మార్గమని ఆయన అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని పే ర్కొన్నారు. అలాగే గ్రామ సేవకులకు రూ.250 చొప్పున ఇస్తున్న డిఏను వా రినుండి వాసులు చేయాలని ప్రభు త్వం నిర్ణయించటం బాధాకరమని డి.వి ఆవేదన వ్యక్తంచేశారు. పేద కార్మి కుల పట్ల ప్రభుత్వం అనుచరిస్తున్న వ్యతిరేక విధానాలతో వారి కుటుం బాలు రోడ్డున పడేఅవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు, గ్రామ సేవకులకు సిపిఎం అండగా ఉంటుందని, ప్రభుత్వం వారి పట్ల అనుచరిస్తున్న విధానాలు విడనా లని డి.వి.కృష్ణ హితువు పలికారు. ఈకార్యక్రమంలో సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ కార్యదర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

దేశంలో విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

ప్రజాశక్తి - గంపలగూడెం : దేశ వ్యాప్తంగా విద్యా ప్రమాణాలు పెంపుదలే తమ పని అని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం ఆయన గంపలగూడెం మండలంలో గల పెద్ద కొమెర ఏపీ మోడల్ స్కూల్ సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో గల వాతావరణ పరిస్థితులు, టింకరింగ్ ల్యాబ్, లైబ్రరీ , విద్యార్థుల క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రయోగ యూనిట్లను సుబ్రహ్మణ్యం ఆసక్తిగా తిలకించారు. పాఠశాల సిబ్బందిని బోధన తీరుపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాలను సాంకేతిక పరిస్థితులను సిబ్బందిని ప్రిన్సిపాల్ శైలజాలను అడిగారు. అనంతరం పక్కనే గల కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.

న్యాయసేవాధికార సంస్థతో చట్టాలపై ప్రజలకు న్యాయ సహాయం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

న్యాయసేవాధికార సంస్థ ద్వారా చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సహాయం అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి అరుణా సారిక అన్నారు. 'నల్సా' పథకం 2015 (పేదరిక నిర్మూలన పథకాలు కార్యసాధనకై ఆచరణ) ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సేవాసంస్థ, కష్ణా జిల్లా యంత్రంగం, సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, జాతీయ న్యాయసేవాధికార సేవా సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సేవా సంస్థల ఆదేశాల మేరకు నూతన తరహా న్యాయ సేవల శిభిరం మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించారు. వందేమాతరం ప్రార్ధన గీతం తర్వాత వేదికపై ఉన్న అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌ను ప్రారంభించారు. జిల్లా న్యాయసేవాధికార సేవా సంస్థ కార్యదర్శి ఎ. పద్మ న్యాయసేవాధికార సేవా సంస్థ సేవలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వయోవృద్ధులకు న్యాయ సహాయం గూర్చి వివరించారు. మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ, న్యాయాన్ని దిక్కరించే అధికారం ఎవరికీ లేదని, పేద వారికి లీగల్ రైట్స్‌పై అవగాహన కల్పించేందుకు ఉచితంగా న్యాయసహాయం పొందేందుకు వీలుగా జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిల్లో న్యాయసేవా సదన్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. న్యాయవాదులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సేవలకు అర్హులైన వారు, కక్షిదారులు పైసా ఖర్చు చేసుకోకుండా ఉచిత సేవలు పొందాలని కోరారు. అందుకుగానూ న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ 8 మందికి ఒక్కొక్కరికి 63 వేలు 5 లక్షల 4 వేలు మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. శ్రీనిధి జీవనోపాధి 50 లక్షలు, ఇంటిగ్రిటెడ్ చైల్డ్ దేవోలోప్మెంట్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద పలు కిట్లను బాలింతలకు గర్భిణీలకు అందించారు. వికలాంగుల సంక్షేమ శాఖ బెజవాడ మోహనసాయకు ల్యాప్ టాప్ అందించారు. అలాగే పలువురికి వినికిడి సాధనాలు, టచ్ మొబైల్స్ అందచేశారు ఈ కారక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వి. వరదరాజులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్వి. రామాంజనేయలు, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎస్ కె ప్రసాద్, వికలాంగుల సంక్షేమ శాఖ రాంకుమార్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్‌ఆర్‌కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక

ఆకట్టుకున్న స్టాళ్లు : లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్ లో భాగంగా ప్రభుత్వ స్టాళ్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను వివరిస్తూ ఒక స్టాల్, స్త్రీశిశు సంక్షేమ శాఖ , ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, వికలాంగ సంక్షేమ శాఖ, రెవెన్యూ, డి ఎం హెచ్ ఓ హెల్త్ క్యాంపు, క్రైమ్, దిశా సాస్ అవగాహన, డి ఆర్ డి ఏ స్టాల్ , సమగ్ర శిక్ష అభియాన్, చేనేత కలంకారీ తదితర స్టాళ్లను అధికారులు ఏర్పాటు చేసారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారికా, మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సందర్శించి అందుతున్న సేవలను తెలుసుకున్నారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని యాకమూరు గ్రామ సమీపంలో గంజాయి అమ్ముతున్న ఓ వ్యక్తితోపాటు మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఇన్చార్జి సీ.ఐ వెంకట నారాయణ ఆదివారం తెలిపారు. శనివారం సాయంత్రం యాకమూరు గ్రామంలో గంజాయి విక్రయం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఇన్చార్జి ఎస్సై అవినాష్ తన సిబ్బందితో వెళ్లి విక్రయదారులను పట్టుకున్నారు. పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన పులపర్తి లక్ష్మణ్, యాకమూరు గ్రామం సమీపంలో ఉయ్యూరు గ్రామానికి చెందిన కలిశెట్టి నవీన్,పొదిలాపుల జగదీష్ ,పమిడిముక్కల మండలం మంటాడ గ్రామానికి చెందిన బాలిగ జగదీష్ కు గంజాయి అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నామని, వీరి వద్ద నుంచి 1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరిపి నలుగురిపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు తరలించామని ఇన్చార్జి సీఐ.వెంకటనారాయణ తెలిపారు. గంజాయి విక్రయదారులు కొనుగోలుదారులు, తరలింపుదారులపై ఉక్కుపాదం మోపనున్నట్లు సీఐ తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని తెలిపారు. ముఖ్యంగా గంజాయి అమ్మినా,కొనుగోలు చేసినా,సేవించినా నిల్వ ఉంచిన తమ దష్టికి వస్తే అటువంటి వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దాళ్వా పంట సాగుకు అనుమతి ఇవ్వాలని ఆందోళన



ఆందోళనలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వా పంట వరి సాగుకు అనుమతిఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో ఆందోళన నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంతం సముద్ర తీర ప్రాంతం అవడంకావడం వల్ల సార్వపంట వేసిన తర్వాత దాల్వా పంట సాగుకు పనికి రాకుండా పోతుందని, దాని వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకొని బంటుమిల్లి మండలం, కత్తివెన్ను మండలాల పరిధిలో దాల్వా పంటకు అనుమతి ఇవ్వాలని కోరారు. గతంలో కూడా రైతులు అనుమతి లేనప్పుడు అపరాలు వేశారని, అధిక శాతం రైతులకు ఖర్చులు కూడా రాక నష్టపోయారని అన్నారు. అందువలన ప్రభుత్వం రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని, దాల్వా పంటకు వరి సాగుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, బంటుమిల్లి మండలం రైతు నాయకులు వంగల రాజు, గౌరిశెట్టి వెంకన్న, గౌరిశెట్టి నాగరాజు, సుంకర పాము, వీరంకి కోటేశ్వరరావు, కత్తివెన్ను మండలం రైతు సంఘం అధ్యక్షులు పట్టపు ఏసుబాబు, బుద్ధన బాబి, పుప్పాల నరసింహారావు, పాశం సూరిబాబు, పట్టపు కష్ణ, బంటిమిల్లి కత్తివెన్ను మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.


నాగాయలంక మండలంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

వైఎస్సార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-బంటుమిల్లి : ముఖ్యమంత్రి జగన్ ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెలివెల చిన్నబాబు, మండల కన్వీనర్ మలిశెట్టి రాజబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, తిరుమాని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ వడిమి చిన్నారి, బాబు, డిగ్రీ కాలేజ్ చైర్మన్ కొప్పర్తి సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు సలీమ్, కొండ బ్రదర్స్ సాతులూరు రాజా, దూడల రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక** నాగాయలంక గ్రామ సచివాలయం-1 పరిధిలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ లబ్ధి వివరించారు. అలాగే ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వంతెన సెంటర్ వద్ద కీర్తిశేషులు వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, కార్యకర్తలు వైసిపి నాయకులు, అభి మానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్ర ˊమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపు మోపిదేవి ఆలయం మూసివేత



ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం చంద్ర గ్రహణం సందర్భంగా ఈనెల 8వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటలకు మూసివేస్తామనిచల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటలకు తెరిచి ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుండి శ్రీ స్వామి వారి దర్శనం, సేవలు యధావిధిగా కొనసాగుతాయని అన్నారు.

కార్తీక వనసమారాధన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శివాలయం ప్రాంగణ ఆవరణలో జమ్మి చెట్టు కింద వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్తా శేష శ్రీనివాస రావు, కార్యదర్శి తాడికొండ బాలాజీ రావు, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, ప్రాంతీయ కార్యదర్శి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికులకు పనులు కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం

కార్మికులు పోరాడితేనే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి అన్నారు. సీఐటీయూ మండల మహాసభ ఆదివారం ఉంగుటూరులో సంఘ నాయకులు నాగరాజు అధ్యక్షతన జరిగింది. రవి మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇసుక బంగారమైందని, ఇనుము రేట్లు ఆకాశంలోకి వెళ్లాయని ఫలితంగా భవన నిర్మాణాలు ఆగిపోయి కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. జగనన్న కాలనీల్లో పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. ఉపాధి పనుల్లో కూడా కోతలు విధిస్తున్నారని అన్నారు. రెండు వందల రోజుల పని దినాలు అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఇసుక ధరలు తగ్గించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణాలు బేగం చేయించి కూలీలకు పనులు చూపించాలని కోరారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలన్నారు. అసంఘటితరంగా కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. సీఐటీయూ మండల కార్యదర్శిగా కడవకొల్లు రామరాజు, అధ్యక్షులుగా మాతంగి సంతోష్ కుమార్, మరో 11 మందితో కమిటీ ఏర్పడింది. ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే. వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాదారు, వెంకన్న, సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేశారు.


మాట్లాడుతున్న చౌటపల్లి రవి

గురువిందగుంటలో శివ కళ్యాణం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని గురువిందగుంట గ్రామంలో "శ్రీ గంగా రాజరాజేశ్వరి బాలత్రిపుర సుందరి సహిత గోకర్ణేశ్వర స్వామి" కళ్యాణం ఆదివారం ఆలయ కమిటీ, గ్రామస్తులు నిర్వహించారు. కళ్యాణ పీటలపై పిల్లలమర్రి అనిరుద్ధ కౌశిక్, భావన దంపతులు కూర్చుని కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వామివారాలను మేళతాళాలతో, విశేష పూజలతో ఉత్సవ మూర్తులు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పిల్లలమర్రి వాసుదేవ మూర్తి, సభ్యులు పిల్లలమర్రి జనార్ధన్, కావూరి రాజేశ్వరి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ

క్షణికావేశంతో చేసిన తప్పుకు జైలుకు వస్తుంటారని, కానీ సత్ప్రవర్తనతో బయటకు వెళ్ళాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి ఖైదీలకు సూచించారు. నందిగామ సబ్ జైలులో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జైలుకు వచ్చామని బాధపడకుండా మంచి జ్ఞానం సంపాదించుకోవాలని కోరారు. చట్టాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెగంటి జీవరత్నం, కోర్టు రిటైనర్ గింజుపల్లి రమేష్, ఏజీపీ మట్టా ప్రసాదు , ఏపిపి రంగారావు, మాజీ ఏజీపీ రామకష్ట , వేల్పుల స్వామి, మన్నెం నారాయణరావు, ఎక్కిరాల హనుమంతరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం

ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు కొండపల్లి పిహెచ్‌సి మహాసభ స్థానిక ఐద్వా కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభలో నూతన ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు కొండపల్లి పిహెచ్ సి కమిటీ 11 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండపల్లి పిహెచ్‌సి నూతన కమిటీ 11 మందితో ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా జి. మీనా కుమారి, సెక్రటరీగా డి ఉషా రాణి, ట్రెజరర్‌గా కె సునీత, వైస్ ప్రెసిడెంట్‌గా రత్నకుమారి , జాయింట్ సెక్రెటరీగా జయశ్రీ, రమాదేవి, కమిటీ సభ్యులుగా మాలతీ, నిర్మల కుమారి, విజయకుమారి, విజయలక్ష్మీలు ఎన్నికయ్యారు

కోలాహలంగా వన సమారాధనలు

ప్రజాశక్తి కంచికచర్ల : కార్తీక మాసం పురస్కరించుకుని ఆదివారం మండలం లో పలు చోట్ల కోలాహలంగా వన సమారాధన నిర్వహించారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు మహిళలు, పిల్లలతో కలిసి ముఠాల వారీగా వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం అందరూ ఒక చోట పోగయి వంటలు చేసుకుని, ఆటోలు, ట్రాక్టర్ లలో దగ్గరలో ఉన్న మామిడితోటల్లోకి వెళ్లి ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కంచికచర్ల, గొట్టుముక్కల తదితర గ్రామాల నుంచి విద్యార్థులు, వ్యవసాయ కూలీలు గొట్టుముక్కల అటవీ ప్రాంతంలో గల మద్దులమ్మ గుడి వద్దకు వెళ్లారు. మద్దులమ్మ గుడికి చరిత్ర ఉంది. దానికి తోడు గుడివద్ద కొండల్లో నుంచి వచ్చే నీరు జలపాతం ఉండటం తో ఆ అందాలను చూడటానికి ఎక్కువ మంది పర్యాటకులు వచ్చారు. దీంతో ఆ ప్రాంతంలో పర్యాటకులతో కోలాహలంగా ఉంది. అలాగే మండలం లోని కీసర వద్ద మామిడి తోటల్లో గుంపులు గుంపులుగా జనం చేరి వనసమారాధన నిర్వహించారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కుటుంబ సమేతంగా కలిసి కార్తీకవనసమారాధనలు నిర్వహించడం అభినందనీయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోరికుప్పల శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మైలబత్తుల శోభా రాణిలు అన్నారు. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకవనసమారాధన మండలంలో దేశపాలెం గ్రామ పరిధిలో మామిడి తోటలో నిర్వహించారు. అందరూ సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. పాటలతో ఆహ్లాద వాతావరణాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ధనుంజయుడు, సీనియర్ న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు, జోనబోయిన శ్రీనివాసరావు, వెంకటరామయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఏజిపి, టి లక్ష్మీనరసింహారావు, సామినేని వెంకటేశ్వరావు, బసవరాజు, మార్కపూడి నాగేశ్వరరావు, నరసింహారెడ్డి, సెక్రటరీ సంతోష్, కరణం నరసింహారావు, తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.



వత్సవాయి మండలంలో వనసమారాధనలో పాల్గొన్న న్యాయవాదులు

రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ



మాట్లాడుతున్న డివి కృష్ణ

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి సమావేశం లాల్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సిపిఎం నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో కెళ్ళి సమస్యలు గుర్తించి అధికారులు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ ప్రజల్ని గందరగోళం చేస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సహకరించకపోయిన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు సంస్థలను కారుచౌకగా అమ్ముతుంటే నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రైతులకు నష్టదాయకమైన కరెంటు మీటర్ విధానాన్ని రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకిస్తుంటే బలవంతంగా కరెంటు మీటర్లు పెట్టి రైతులపై భారాలు మోపటానికి వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తక్షణమే వ్యవసాయ మోటార్లకు వినియోగించే విద్యు త్తును కరెంటు మీటర్ల విధానాన్ని విరమించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విశాఖలో ఉక్కు పరిశ్రమని ప్రైవేట్ అమ్మటానికి ప్రయత్నాన్ని నిలిపివేసి కడప జిల్లాలో ఉక్కు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని, రాష్ట్రానికి రైల్వే జోన్ ప్రత్యేక హోదా రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన మౌలికమైన వసతులు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం వైసిపి కృషి చేయాలని కోరారు. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం గవర్నర్ అడ్డం పెట్టుకొని రాష్ట్రాలపై పెత్తనం చేయడానికి పూనుకుందని వెంటనే కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి గవర్నర్ల వ్యవస్థ వ్యతిరేకంగా వైసీపీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలో బిజెపి టిడిపి బిజెపి విధానాలను సమర్థిస్తున్నారని రెండు రాజకీయ పార్టీల విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి బిజెపి మతోన్మాద పోకడలను మత విభజన రాజకీయాలకు అడ్డుకట్టు వేయటానికి సిపిఎం కార్యకర్తలు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ సిపిఎం సీనియర్ నాయకులు వట్టి కొండ పార్థసారథి కే పిచ్చేశ్వరరావు ఆనందరావు గడ్డం ప్రభాకరు సిపిఎం మండల కార్యదర్శి చాట్ల. రవి తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సిఐటియు



మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ సుప్రజ

ప్రజాశక్తి-నందిగామ

అంగన్వాడీ కార్యకర్తల కు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందిగామ 9వ ప్రాజెక్టు మహాసభ నందిగామ ఓసి క్లబ్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి ఎన్ సి హెచ్ సుప్రజా మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రేట్ టు సూపర్వైజర్ పోస్టు పర్మినెంట్ చేయాలని అన్నారు. అంగనవాడీలకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్ హెల్పర్స్ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అంగన్వాడీలను పని భారం తగ్గించాలని సూచించారు. అనంతరం నందిగామ ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రాజెక్టు గౌరవాధ్యక్షులుగా కటారపు గోపాల్, నూతన కార్యదర్శిగా కోల్లి సరళ , కె సువర్చల అధ్యక్షులుగా, కోశాధికారిగా సునీత, కమిటీ సభ్యులుగా దుర్గా ,లక్ష్మి, వెంకట్రావమ్మ, లక్ష్మి, నాగమణి, వనిత, పిచ్చమ్మ ఎన్నికయ్యారు. ఈ మహాసభకు కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చనుమోలు సైదులు,వి.రవిశేఖర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి గోపి నాయక్, నాయకులు జక్కులూరి రవి తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా దీపాలంకరణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని కార్తీక మాసం రెండవ ఆదివారమును పురస్కరించుకొని ప్రత్యేకమైన దీపలంకరణ మహోత్సవం శోభాయ మానంగా నిర్వహించారు. పలువురు దాతల సహాయ సహకారాలతో అమ్మవారి ఆలయంలో అర్చకులు వేద పండితులు నా ఆధ్వర్యంలో దీపాలంకరణ, ప్రత్యేకమైన పూజలు శాస్త్రక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని వారి వారి మొక్కుబళ్ళు చెల్లించుకున్నారు!. అలాగే ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానమునకు జగ్గయ్యపేట పట్నానికి చెందిన మండవ. సాంబ జగపతిరావు 10,116 రూపాయలు, శ్రీ అంకమ్మ అమ్మవారి వెండి తాపడం నిమిత్తం అన్నవరం కు చెందిన పి. వెంకటేశ్వరరావు పార్వతీ దంపతులు 10116 రూపాయలను ఆలయ చైర్మన్ చెన్నకేశవకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలం అతి చిన్న గ్రామమైన గొల్లపూడి కి వివిధ సంక్షేమ పథకాలపై తొమ్మిది కోట్లు మూడేళ్లలో ఖర్చు చేసినట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. ఆదివారం ఆయన గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో యాత్ర ముగిసిన అనంతరం మాట్లాడుతూ 18 వందల ఓట్లు గల చిన్న గ్రామానికి 9 కోట్లు ఖర్చు చేసి నట్లు తెలిపారు. గ్రామంలో మరో 20 లక్షలతో మిగిలిన రహదారులు వేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతు భరోసా, హెల్త్ క్లినిక్, గ్రామ సచివాలయం మూడు భవనాలను ఒకే చోట నిర్మించి, ఊరికే వన్నెతెచ్చినట్లు వివరించారు. అక్కడి పిఏసిఎస్ అధ్యక్షులు పి శశాంక్ ఈ భవన నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మి, జడ్పీటిసి కె శామ్యూల్, ఏఎంసీ చైర్మన్ ఎస్ ఎన్ నర్సిరెడ్డి, నాయకులు నర్సారెడ్డి, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలని టిడిపి నిరసన



మాట్లాడుతున్న తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

చంద్రబాబు కాన్వాయిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ పోలీస్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడిపై దాడి చేసి ఆయన ముఖ్య భద్రత అధికారి కట్టమంచి మధుసూదనరావు రక్తగాయములకు కారణమైన నిందితులను గుర్తించి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు సంఘటన జరిగి 48 గంటలు, కంప్లైంట్ ఇచ్చి 24 గంటలు గడుస్తున్న పోలీసుల నిరంకుశ వైఖరి మాత్రం మారలేదన్నారు. పోలీసుల వైఖరిని తప్పు పడుతున్నామని తెలిపారు. ఒక చిన్న పోస్ట్ పెడితేనే పరిగెత్తుకొచ్చే సిఐడి అధికారులు జెడ్ ప్లస్ కేటగిరి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మీద దాడి చేస్తే కనీసం స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట వీరబాబు,కోగంటి బాబు, టిడిపి కౌన్సిలర్లు కామసాని సత్యవతి, మండవ కృష్ణకుమారి, మేకల సువార్త,ఏచూరి రాము,వీరంకి వీరాస్వామి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో సజ్జా రాజేష్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మాజీ సర్పంచ్,రైతు ప్రముఖులు సజ్జా వెంకటేశ్వరరావు ద్వితీయ కుమారుడు సజ్జా రాజేష్ పార్థీవ దేహానికి అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. గత నెల 27న అమెరికాలో హఠాన్మరణం చెందిన రాజేష్ పార్థీవ దేహన్ని చల్లపల్లి సజ్జా వారి బజారులోని స్వగృహనికి ఆదివారం తెల్లవారుజామున తీసుకొచ్చారు. రాజేష్ పార్థీవ దేహాన్ని తెలంగాణా రాష్ట్రం సిర్పూర్ కాగజ్‌నగర్ శాసనసభ్యులు కోనేరు కోనప్ప,మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణరావు,మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, అవనిగడ్డ శాసనస్సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, చల్లపల్లి మండల సిపిఎం కార్యదర్శి యాద్దనపూడి మధు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, వెనిగళ్ల వసంతరావు, నంద్యాల ప్రభు, పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుత్రశోకంతో ఉన్న మాజీ సర్పంచ్ సజ్జా వెంకటేశ్వర రావు, ఆయన సోదరుడు, టిడిపి నేత సజ్జా చలపతిరావుతో పాటు కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. అనంతరం అధిక సంఖ్యలో ప్రజలు వెంటరాగా రాజేష్ అంతిమయాత్ర ఘనంగా కొనసాగింది. చల్లపల్లి శివారు గంగులవారి పాలెం సమీపంలోని సజ్జా వారి వ్యవసాయ క్షేత్రంలో బంధుమిత్రులు,అభిమానుల అశ్రునయనాల అంత్యక్రియలు నిర్వహించారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఉయ్యూరు

మున్సిపల్ కార్మికులకు గతంలో ఇస్తున్న మాదిరిగానే హెల్త్ అలవెన్స్ రూ.6000 ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ధనాల బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. హెల్త్ అలవెన్స్‌ను ఆపేస్తూ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఉయ్యూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఆదివారం



ఉయ్యూరులో నిరసనలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

నాడు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. హెల్త్ అలవెన్స్‌ను గతంలో మాదిరిగానే కొనసాగించాలనీ, జీతాలు నుండి రికవరీ చేయడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్రప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామయ్య, చింతయ్య, శేఖర్, కనకాలు, సుజాత, వెంకటలక్ష్మి, తిలక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యాత్రీకుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం యాత్రికులు అధిక సంఖ్యలో తరలి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు తెలిపారు. యాత్రికులు అమ్మ వారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి మొక్కు బళ్ళు తీర్చు కున్నారన్నారు.





మాట్లాడుతున్న డాక్టర్ కడియాల జయకృష్ణ

రోబోటిక్‌లో మోకీలు మార్పిడి చికిత్సలు

ప్రజాశక్తి-గన్నవరం

తెలంగాణ, ఆంధ్ర, రాష్ట్రాలలో మోకీలు మార్పిడికి పూర్తి ఆటోమేటిక్ రోబోటిక్ సిస్టంను అందుబాటులోకి తీసుకొచ్చామనీ, దీని వలన మోకీలు సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కడియాల జయకృష్ణ అన్నారు.గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గన్నవరం ఏరియా కమిటీ కార్యదర్శి జి.రంగారావు, కోశాధికారి టీ. వెంకటేశ్వరావు అధ్యక్షతన మోకీలు మార్పిడిలో ఆధునిక పద్ధతుల పై వైద్య విజ్ఞాన సదస్సు ఆదివారం గన్నవరం అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో నిర్వహించారు. డాక్టర్ జయకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మోకాళ్ళ నొప్పుల సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. ఆధునిక వైద్యంతో వాటిని అధిగమించొచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు మోకీలు సమస్యతో బాధపడుతున్న వారికి తాత్కాలిక చికిత్సలు చేయడం వల్ల ఉపయోగం లేదని చెప్పాలన్నారు. ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల వద్దకు రోగులను రిఫర్ చేయాలని సూచించారు. మోకీలు ఆపరేషన్లు పూర్తి ఆటోమేటిక్ రోబోటిక్ సిస్టంలో చేస్తున్నామన్నారు. నెలరోజుల వ్యవధిలోనే రోగి మామూలుగా తిరిగే అవకాశం ఈ విధానంలోనే ఉంటుందని వివరించారు. మోకీలు వైద్యంలో వస్తున్న ఆధునిక పద్ధతులను ఆర్ఎంపిలకు అర్థమయ్యేలా విశదీకరించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి విజయకుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులకు తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు రాత పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించామన్నారు. విజయవాడలోని ప్రముఖ వైద్యుల సహకారంతో విజ్ఞాన తరగతులు నిర్వహించుకుని ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు వైద్యంలో అప్ గ్రేడ్ అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంఓ గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం గన్నవరం ఏరియా కమిటీ అధ్యక్షులు ఎం.మార్కండేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.రాజు , రాష్ట్ర కోశాధికారి పి.నాగేంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ పాల్గొన్నారు.

జోగి రమేష్ తక్షణమే రాజీనామా చేయాలి

మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అవాకులు చవాకులు పేలిన జోగి రమేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ డిమాండ్‌చేశారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటం గ్రామంలో ఏకపక్షంగా ఇల్లు కూల్చివేత దుర్మార్గం చర్యగా పేర్కొన్నారు. జోగి రమేష్ పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు చేయడం సరి కాదని పేర్కొన్నారు. బూతుల మంత్రిగా జోగి రమేష్ అగ్రస్థానంలో ఉన్నారని బండి రామకష్ణ దుయ్యపట్టారు. కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఎన్ని ఇళ్లు నిర్మించి ప్రజలకు అందించారో చెప్పాలని బాలాజీ ప్రశ్నించారు. ఏ మండలంలోనైనా జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయగలిగావా? అని ఆయన ప్రశ్నించారు. హర్ష కాలేజీ వద్ద ఉన్న ప్రమాదకరమైన రోడ్డుని పూర్తి చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ఆయన ప్రశ్నించారు. అన్ని మండలాల్లో అవినీతితో పెడన నియోజకవర్గం జోగి అనుచరులతో నిండిపోయిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వంపు గడవల చౌదరి మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్‌కి కేటాయించిన నిధులన్నీ పక్క దారి పట్టయన్నారు. పెదయాదర సర్పంచి, మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి మాట్లాడుతూ పెడన బందరు నియోజకవర్గాల్లో సర్పంచులు పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జోగి రమేష్‌కి గ్రామాల్లో ఇవి కనిపించడం లేదా? అని తిమోతి ప్రశ్నించారు. దాళ్వా వరికి సాగునీరు ఇవ్వకపోతే రైతులు పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి జున్ను నాగరాజు చంటి, చక్రి, వడ్డీ చిరంజీవి ఎస్ శివ యశ్వంత్ తోట రాజేష్ ఎండి సమీర్, కర్రి మ్మహేష్,మైఖేల్ భాస్కరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, పక్కనే లంకిశెట్టి బాలాజీ

ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్ల ఉత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు నీడడంతో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవనిగడ్డలో



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉత్సవం నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి పూలదండ లు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్, మండల కోసం సభ్యులు షేక్ నజీర్ భాష, ఉప సర్పంచ్లు గాజుల జై గోపాల్, మండలి వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ సైకం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ

విజయవాడకు చెందిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లోని 34 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం ఎస్‌బిఐ రోడ్డులోని ఎ-1 ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న బొండాడ రాఘవేంద్రరావు

ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. బీటెక్ చదివిన వారికి రూ.10 వేలు, డిగ్రీ చదివిన వారికి రూ.8000, ఇంటర్, పదో తరగతి చదివిన వారికి రూ.5000 మొత్తం రూ.2.51 లక్షలు బొండాడ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ బొండాడ రాఘవేంద్రరావు చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ పెట్టేటి పుల్లయ్య అధ్యక్షత వహించారు. రాయల్ క్లబ్ అధ్యక్షులు శివరామకృష్ణ, రాయల్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకర కృష్ణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ వంగర శేషగిరిరావు, కోశాధికారి కొండవీటి ఈశ్వరరావు, హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, పర్ర చివర మాజీ సర్పంచ్ భోగాది రమాదేవి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తుంగల వెంకట గిరి, రిటైర్డ్ అధ్యాపకులు సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత విఆర్ఓ శివప్రసాద్ మృతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండల పరిధిలోని చిక్కవరం మాజీ విఆర్వో శివ ప్రసాద్ ఆదివారం మృతి చెందారు. గ్రామ పరిధిలోని శ్రీ బ్రహ్మలింగయ్య శివాలయంలో వంశపారంగా ప్రధాన అర్చకులుగా పనిచేశారు. గ్రామంలో పోస్ట్ మాస్టర్ గా కూడా ఆయన ప్రజల మన్ననలు అందుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు చిక్కవరం గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు.




ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్ల వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజా సంకల్పయాత్ర ద్వారా రాష్ట్రమంతా పర్యటించి ముఖ్యమంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశం కషి చేస్తున్న జగన్ జనం గుండెల్లో ఉన్నారని 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య అన్నారు. ఆదివారం స్థానిక వంగవీటి మోహన రంగా జంక్షన్‌లో ప్రజా సంకల్ప యాత్ర ఐదవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజలకు ఎంతో చేరువైన జగనన్న తన పరిపాలన ద్వారా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల అందజేస్తున్నారని కొనియాడారు. కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం జగనన్న ఎన్నో అభివద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, నాయకులు మైలవరపు కష్ణ, వీరంకి సత్యనారాయణ, రెడ్డిపల్లి రాజు, చిమట రమణయ్య, ఇనపకుర్తి రాము, చెన్నాప్రగడ ప్రసాద్,


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మాధురి లావణ్య

అమలవరపు రామలక్ష్మి, వాడపల్లి శ్రీనివాస్, ముత్తా వాసు తదితరులు పాల్గొన్నారు. 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఊర్మిళానగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పువ్వులు కాంతారావు, దేవిరెడ్డి ఆంజనేయరెడ్డి, మద్దిరాల పోలిరెడ్డి, మాదాల తిరుపతిరావు, మాగం ఆత్మరాం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ:** కృష్ణలంక, రాణిగారితోట, సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్


15వ డివిజన్‌లో...

విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామలింగేశ్వర్‌నగర్ 15వ డివిజన్‌లో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు నేతృత్వంలో, 20వ డివిజన్‌లో కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, వెంకయ్య నాయుడు, రెహమాన్, పోతిరాజు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రమాదాల హైవే



చేస్తుంటాయి. జనం కూడా వేలాది మంది ఈ రహదారిపై రాకపోకులు చేస్తుంటారు. రహదారి నిర్మాణం చేసిన 'సోమ' కంపెనీ రహదారి నిర్మాణ సమయంలో పాటించాల్సిన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకోకుండా ఉన్నందున రహదారి నిర్మాణం పూర్తయిన దగ్గర నుంచి నేటి వరకు కూడా చిన్నపాటి వర్షం కురిసినా ఆ నీరంతా కృష్ణలంక ఫీడర్ రోడ్డు మీదుగా కృష్ణలంకను చుట్టుముట్టి, ఇళ్లల్లోకి నీరు చేరుతున్న వైనం నెలకొంది. ఇప్పటికైనా కృష్ణలంక జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా వారోత్సవాల్లోనైనా జాగ్రత్తలు తీసుకోవాలని కృష్ణలంక వాసులు కోరుతున్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం సేకరణ

రైతులకు సంబంధించిన ధాన్యం మాత్రమే సేకరిస్తాం. ఇవన్నీ ధాన్యం సేకరణలో అక్రమాలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా తీసుకున్న చర్యలే. బహిరంగ మార్కెట్‌లో ధాన్యం విక్రయించుకున్న రైతులు తమ వివరాలను ఆర్బీకేలకు అందించాలి. ధాన్యం సేకరణ ఫిర్యాదులకు జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటైంది. సేకరణలో సమస్యలు ఏర్పడితే సెల్ : 8309137215కు ఫోన్ చేసి తెలియజేయాలి.

ప్ర: సంచులు, శ్యాంపిళ్ల సేకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయా?

జ: ధాన్యం సేకరణకు అవసరమైన 35 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. ధాన్యం శ్యాంపిల్ తీసే పరికరాలు, తేమశాతం మిషన్లు, ధాన్యంలో తప్పతాలు తొలగింపు జల్లెడలు అన్నీ ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచాం.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీ బాయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని శ్రీ



చైతన్య కళాశాలలో రక్తదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈరక్తదాన శిబిరాన్ని వైఎస్ఆర్ సిపి విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీ పుట్టిన రోజు సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజిఎం మద్దినేని మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ డీన్ పివిఆర్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా 250 మంది పైగా రక్తదానం చేశారు.

అను న్యూరోలో అరుదైన సర్జరీ విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ ఇనిస్టిట్యూట్ వైద్యులు అత్యంత క్లిష్టమైన అరుదైన హైబ్రిడ్ టీవర్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ భవానీ శంకర్ అన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని హాస్పటల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లా నందివాడకు చెందిన గంగుల వీరాస్వామి తీవ్ర అస్వస్థతతో తమ ఆసుపత్రిలో చేరారని తెలిపారు. గుండె నుండి మెదడుతో సహా పలు ప్రధాన అవయవాలకు రక్తాన్ని సరఫరా చేసే



పెద్ద ధ మని చిట్టిపోవడంతో పేషెంట్‌కు ప్రాణాపాయ స్థితి ఏర్పడిందన్నారు. వెంటనే చికిత్స చేసి పెద్ద ధమనికి స్టెంట్ వేయకపోతే ఏక్షణంలో అయినా పేషెంట్ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తొలుత మందుల ద్వారా రక్తపోటును నియంత్రించి శస్త్ర చికిత్సను ప్రారంభించినట్లు తెలిపారు. మెదడు కుడిభాగానికి రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం నుండి మెదడు, ఎడమ బాగానికి వెళ్లే రక్తనాళాన్ని అనుసంధానించి అక్కడ నుండి ఎడమ చేతి రక్తనాళానికి రక్త సరఫరాని పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీదేవి,ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రారంభం కాని నాడు-నేడు

హాస్టల్‌తో పాటు తిరువూరు బాలికలు వసతి గృహం, మైలవరం బాలురు హాస్టల్, జగ్గయ్యపేటలోని బాలుర, ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలు, నందిగామలోని బాలుర కళాశాల హాస్టల్ ఉన్నాయి. ఎంపికైతే చేశారు కానీ ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. మరో వైపు పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించడం కూడా ఇంత వరకు చేపట్టలేదు. ఎంపిక చేసిన 11 వసతి గృహాలన్నింటికి అంచనాలు తయారు చేయాల్సి ఉన్నా వాటిని కూడా ఇంత వరకు పూర్తి చేయలేదు. ఎంపికైన వాటిల్లో కేవలం నాలుగు వసతి హాస్టళ్లకు మాత్రమే అంచనాలు తయారు చేసి చేతులు దులుపుకున్నారు. త్రాగునీరు, మరుగు దొడ్లు, టాయిలెట్స్‌లో రన్నింగ్ వాటర్, పారిశుధ్యం, శానిటేషన్, కాంపౌండ్ వాల్‌తో పాటు సుమారు 13 కాంపోనెంట్స్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తక్కిన ఏడు వసతి గృహాలకు ఇదే రకంగా ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉంది. అయితే అంచనాలు రూపొందించడంలో పేరెంట్ డిపార్ట్‌మెంట్ అయిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల పాత్ర నామ మాత్రంగానే మారింది. కేవలం పర్యవేక్షణ వరకే పరిమితమైంది. ఎస్ఎస్ఎ, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన అధికారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరి ఆధ్వర్యంలోనే ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఇదిలావుంటే ప్రభుత్వం సూచించిన కొన్ని పారామీటర్ల ప్రకారం వసతి గృహాలు ఎంపిక చేశారు. అందులో భాగంగా మరమ్మతులు అత్యవసరం ఉన్న భవనాలను ఎంపిక చేయాలని నిర్ణయించారు. అందులోను 50 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతున్న వాటిని క్రైటీరియాగా తీసుకున్నారు. ఇప్పటికే తిరువూరులోని వసతి గృహాల్లోకి పాములు, ఇతర విష పురుగులు సంచరిస్తుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

పుస్తక రూపంలో ప్రముఖుల చరిత్ర

డాక్టరేట్ ఇచ్చి గౌరవిస్తే సముచితంగా ఉంటుందన్నారు. 'ఆలోచన' సంస్థ ద్వారా తాను నమ్ముకున్న బాటలోనే నడుస్తూ కవితలు రాస్తూ మహాకవి శ్రీశ్రీలోని వివిధ అంశాలను 130 పుస్తకాల ద్వారా సమాజం దృష్టికి తీసుకొచ్చిన అశోక్‌కుమార్ కృషి ఎంతో దాగి ఉందన్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగానే తన 73వ పుట్టిన రోజు సందర్భంగా నిరాడంబరంగా అశోక్ నివాళి-3 పుస్తకావిష్కరణ సభ ఏర్పాటు చేయడం,ఆ పుస్తకాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరింప బడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అశోక్‌కుమార్‌కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు సర్వజిత్ తెలిపారు. సాహితీ స్రవంతి నిర్వహుకులు సత్యాజీ మాట్లాడుతూ నేడు సాహిత్యం, సంస్కృతి మతోన్మాదుల పాలనలో ప్రమాదంలో పడుతున్న తరుణంలో మరుగున పడుతున్న అభ్యుదయ రచయితలు, సాహిత్యం వంటి వివిధ రంగాల్లో ప్రముఖుల గురించి, వారి సేవలను బయట ప్రపంచానికి తెలపాల్సిన అవసరం మరింతగా పెరిగిందన్నారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాల్సి ఉందన్నారు. ఈ విధంగా కృషి చేస్తున్న ప్రముఖ రచయిత సింగంపల్లి అశోక్‌కుమార్‌ను అభినందించారు. సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేసిన వేమన, సరస్వతి గోరా, ఆచార్య, ఆత్రేయ, కాళీపట్నం రామారావు, చక్రవర్తుల రాఘవాచారి, మాదాల రంగారావు, దేవి ప్రియ, కెఎస్‌వై, పతంజలి వంటి ఎంతో మంది మహామహుల వారి సాహిత్య, జీవిత సారాంశం గురించి, కుప్తంగా తెలుసుకునేందుకు వీలుగా జర్నలిస్టు అప్రోచ్‌లో ఈ పుస్తక రచన సాగిందన్నారు. సాహితీ స్రవంతి, అరసం, విరసం, జన సాహితి వంటి అభ్యుదయ సంస్థలు వారి వారి పంథాలో పని చేస్తూ సాహిత్య రంగాన్ని, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాయన్నారు. ముందుగా రచయిత అశోక్‌కుమార్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సత్యాజీ చెప్పారు. అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి కృష్ణ మాట్లాడుతూ...అభ్యుదయ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఎంతో కృషి చేసిన, చేస్తున్న వారిని గౌరవించే పరిస్థితుల్లో పాలకవర్గాలు లేవన్నారు. సాహిత్యరంగంలో అనేక దిక్కులుగా విడిపోయిన మనల్ని (అరసం, విరసం, సాహితీ స్రవంతి, జనసాహితి) ఇప్పుడు శ్రీశ్రీ సాహిత్యం ద్వారా అశోక్ కుమార్ ఒకే వేదిక మీద కలపడం మంచి పరిణామన్నారు. జనసాహితి రాష్ట్ర అధ్యక్షులు దివికుమార్ మాట్లాడుతూ ఒక పెద్ద కొండను చిన్న అద్దంలో నిక్షిప్తం చేసి చూపించినట్లుగా సాహిత్యఉద్యమాలు, సంస్థలతో సంబంధం ఉన్న 50 మంది ప్రముఖులు, వారిలోని అంతస్సారాన్ని ఈ రచన ద్వారా రచయిత మనకందించడం గొప్ప విషయమన్నారు. చివరిగా పుస్తక రచయిత అశోక్ కుమార్ మాట్లాడారు.

ధాన్యం బస్తా రూ.2800లకు కొనాలి

గన్నవరం : 75 కేజీల ధాన్యం బస్తా రూ.2800లకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు డిమాండ్‌చేశారు. ఆదివారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో మండల స్థాయి విస్తృత సమావేశం సంఘం అధ్యక్షులు కొలుసు శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగింది. సాంబశివరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో రైతులకు మద్దతుగా 75 కేజీల ధాన్యం బస్తా రూ.2800లకు ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకుంటోందన్నారు. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విన్నవించారు.



మాట్లాడుతున్న సూరగాని సాంబశివరావు

వ్యవసాయంలో పెట్టుబడులు విపరీతంగా పెరగడం వల్ల పండిన పంటకు సరైన ధర రాకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. మరోవైపు తుఫాన్లు, తెగుళ్లు రైతులను అన్ని విధాలుగా నష్ట పరుస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కమీషన్ వ్యాపారుల ప్రమేయాన్ని నియంత్రించేందుకు ముందస్తు నుంచి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంచిదన్నారు. రైతు సంఘం మండల నాయకులు నల్లూరి ధర్మారావు మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. 75 కేజీల ధాన్యం బస్తా రూ.2800లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఆవుటపల్లి సాంబయ్య, బొర్రా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

పెడన : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశానుసారం పెడన వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు ప్రజా సంకల్ప పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కటింగ్ ఏర్పాటు చేసి మిఠాయి పంచిపెట్టారు. జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలను నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండారు మల్లిఖార్జునరావు, వైస్ చైర్మన్ ఎండీ కాజా, కౌన్సిలర్లు శిరివెళ్ల జయరాజ్, సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్యామ్ కిషోర్ సాయం

ఘంటసాల : ప్రమాదవశాత్తు కాలువిరిగిన వ్యక్తికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్



కిషోర్ నాయుడు తన వంతు సాయం అందించారు. ఘంటసాల గ్రామంలోని ఘోటకం -ఏ కాలనీకి చెందిన అక్కల మురళీకృష్ణ కాలు ప్రమాదవశాత్తు గత కొద్ది రోజుల క్రితం విరిగింది. మురళీ కృష్ణ భార్య పుష్పావతి వెన్నుముక సమస్యతో బాధపడుతోంది. ఘంటసాలకు చెందిన కొందరు ప్రముఖులు మురళీ కృష్ణ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యను శ్యామ్ కిషోర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన శ్యామ్ కిషోర్ ఆదివారం రూ. 5000 నగదును మురళీకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమసుందర్, చిన్నం దానియేలు తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

210 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కంకిపాడు

దేవినేని ఆర్మీ లయన్ రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో 111వ ఉచిత మెగా వైద్యశిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్స్ టాప్ స్టార్, మాక్సివిషన్ కంటి హాస్పిటల్,వి మెడికల్ జనరల్ కేర్, వి స్మైలీజ్ డెంటల్ కేర్ హాస్పిటల్స్ సౌజన్యంతో



డాక్టర్లను అభినందిస్తున్న నిర్వాహకులు

బీపీ, షుగర్, ఈసీజీ, హార్ట్ చెకప్, ఆర్థో పెడిక్, దృష్టిలోపాలు, దంత సమస్యలు, జనరల్ చెకప్ 210 మందికి చేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందజేశారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ వి.చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కె.భానుప్రసాద్, వై.జనార్ధన్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్ రావి సురేష్ బాబు మాట్లాడుతూ 25 సంవత్సరాల ప్రజా సేవ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. గ్రామానికి చెందిన కె.బత్తుల తేజస్విని అనాథ విద్యార్థినికి రూ.3000 ఆర్థిక సహాయం చేసి పుస్తకాలు అందచేశారు. ఎంతో మంది వృద్ధులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. 111 మెడికల్ క్యాంపులు, 11 వేల మెడికల్, పబ్లిక్ సర్వీసెస్,1000 కెరియర్ కౌన్సిలింగ్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్, 1100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి అతిథులకు మొక్కలు అందజేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు అందరి సహాయ సహకారాలతో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ విజయవాడ రూరల్ ప్రెసిడెంట్. జాస్తి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు రావి రాజేష్, వై.శోభనబాబు, వై.కృష్ణారావు, వై.సాంబశివరావు, కె.రాజారమేష్, కె.అచియ్య, కె.రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమి శిస్తు కట్టినా బకాయి చూపిస్తున్నారు

రెవెన్యూ, సచివాలయ సిబ్బందిపై గొర్రెపాటి ఆగ్రహం

ప్రజాశక్తి-ఘంటసాల

భూమి శిస్తు డబ్బులు కట్టించుకుని తిరిగి బాకీ నగదు చెల్లించాలని సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆదివారం ఘంటసాలలో విలేకరులతో మాట్లాడారు. కృష్ణాజిల్లాలో భూమి శిస్తు చెల్లించిన రైతులను బాకీదారులుగా గ్రామ సచివాలయాల ఉద్యోగులు చూపిస్తున్నాయన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు రైతులు భూమి శిస్తు చెల్లించినా నమోదు చేయకపోవటంతో బాకీదారులుగా గ్రామసచివాలయాల్లో చూపించటం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామ రెవెన్యూ అధికారుల నుండి భూమి శిస్తు బాధ్యత గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు ప్రభుత్వం అప్పగించిందన్నారు. ఘంటసాల సచివాలయంలో ఉన్న 500 మంది రైతులలో 450 మందికి పైగా భూమి శిస్తు చెల్లించినా అందరినీ బాకీదారులుగా చూపించటం దారుణమన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల దగ్గర ఉన్న వివరాలు నమోదు చేయకుండా చెల్లించిన రైతులను బాకీదారులను చేయటం దారుణమన్నారు. చాలా మంది రైతులకు ఈ విధంగా బాకీ ఉందని తెలియదన్నారు. ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట సచివాలయం, చల్లపల్లి మండలంలోని లక్ష్మీపురం సచివాలయంలో, ఇంకా జిల్లాలోని పలు చోట్ల కొంతమంది రైతులను గ్రామసచివాలయాల్లో పరిశీలన చేశామని, ఎక్కువ మంది బాకీ ఉన్నట్లే కనిపిస్తుందన్నారు. రైతులు భూమి శిస్తు కట్టామని నమ్మి ఉంటే పొరపాటేనని,తప్పనిసరిగా సచివాలయాల్లో సరిచేసుకోవాలని కోరారు. తక్షణమే జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా స్పందించి ఇలాంటి పొరపాట్లు మళ్లీ జరగకుండా చూడాలని కోరారు. భూమి శిస్తు కట్టిన రైతులందరి వివరాలు రెవెన్యూ అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ వివరాల ఆధారంగా సచివాలయాల్లో నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు గొర్రెపాటి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.



శిస్తు కట్టిన రశీదులను చూపుతున్న గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి చంద్రశేఖరరావు

కనకదుర్గానగర్‌లో ఆక్రమణల తొలగింపు

-కేటాయించిన షాపుల్లోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలి : ఇఇ రమాదేవి

ప్రజాశక్తి - వన్‌టౌన్

దుర్గగుడికి చెందిన మహామండపంకు వెళ్లు కనకదుర్గానగర్‌లో ఆక్రమణలను ఆదివారం దుర్గగుడి అధికారులు దగ్గరుండి తొలగింపచేశారు. గత కొంతకాలం క్రితం దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గానగర్‌లో 26 షాపులు నిర్మించారు. వాటిల్లో 11 షాపులు మినహా మిగిలిన షాపులను వ్యాపారులు దక్కించుకున్నారు. అయితే దసరా సందర్భంగా వ్యాపారులు తమకు కేటాయించిన షాపుల ముందు కొంత స్థలాన్ని ఆక్రమించి



దుకాణదారులతో మాట్లాడుతున్న ఇఇ రమాదేవి, ఇతర అధికారులు

వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో వాహన రాకపోకలు, భక్తుల ఇబ్బందుల దృష్ట్యా భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆదివారం దేవస్థానం ఈఈ రమాదేవి ఆధ్వర్యంలో అధికారులు హడావిడిగా ఆక్రమణల తొలగింపు చర్యలను ముమ్మరంగా చేపట్టారు. దుర్గగుడి ఈఈ రమాదేవి ఆధ్వర్యంలో సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. ఇకపై తమకు కేటాయించిన షాపులను మించి ఆక్రమణ చేస్తే సహించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డుపై ఆటోల నిలుపుదలతో ట్రాఫిక్ కష్టాలు

దుర్గగుడికి వచ్చే విఐపిలు తమ కార్లతో కనకదుర్గానగర్‌కు వచ్చి లోపల తమ వాహనాలు పార్కింగ్ చేసుకోవాల్సి వుంది. ఈ నేపథ్యంలో అసలే ఆ రోడ్డు చాలా చిన్నదిగా ఉండటంతో పాటు ఆ రోడ్డును ఆక్రమించి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. ఇక కార్లు కనకదుర్గానగర్‌లో తమ కార్లు పార్కింగ్ చేసేక్రమంలో ఆటో వాటాలు అక్కడే నిలిపివేయటంతో ప్రజలు, భక్తులు పలు ఇబ్బందుల పాలు అవుతున్నామని వాపోతున్నారు.



ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- 238 మందికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు నగరంలోని డాక్టర్ ఎం.జె.నాయుడు హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్‌లోని ఛాంబర్ హాల్ నందు ఉచిత వైద్య శిభిరం జరిగింది. వైద్య శిబిరాన్ని ఛాంబర్ చైర్మన్ కొనకళ్ల విధ్యాధరరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.జె.నాయుడు హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్లు, నరాలు, కండరాల సమస్యలకు సంబంధించి వైద్యులు సభ్యులు, వారి కుటుంబ సభ్యులను పరీక్షించినట్లు తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షల్లో 50 శాతం రాయితీతో పాటు పలువురికి ఉచితంగా మందులను పంపిణీచేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో లడాక్టర్ ఎం.రవితేజ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ నాగేశ్వరరావులు పాల్గొని సేవలను అందించినట్లు తెలిపారు. సుమారరు 238 మంది సభ్యులు వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలను చేయించరకున్నారని తెలిపారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కనకరాజు

అవినీతి నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సమాజంలో అవినీతి నిర్మూలనకు విద్యార్థులు భాగస్వామ్యం కావాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ టి.కనకరాజు అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారోత్స వాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా పటమట కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే నైతిక విలువలు పెంపొందించుకోవాలని, ఈ దశలో బాలబాలికలు సరైన మార్గంలో పయనిస్తే జీవితం బంగారు బాట అవుతుందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి నీతి నిజాయితీ విలువలు పెంపొందించుకోవాలని, ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా విద్యార్థులను తయారు చేయాలన్నారు.ఈ సందర్భంగా జరిగిన ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, పెయింటింగ్, డిబేట్, క్విజ్ తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, కప్‌లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎ.డి.కళ్యాణ కుమార్, డిఇ శ్రీకాంత్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యూ' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ నగరంలో ఐక్యూ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఐక్యూ చిత్రం ప్రమోషన్‌లో



భాగంగా లబ్బీపేటలోని ఒక హక్షటల్‌లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ సాయిచరణ్ హీరోగా, హీరోయిన్లు పల్లవి, ట్రాన్సి జంటగా శ్రీనివాస్ జీఎల్‌బి దర్శకత్వంలో ఐక్యూ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ చిత్రంలో టీడీపీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఒక ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారన్నారు. కాలేజీ బ్యాక్ డ్రాప్‌తో పాటు ప్రేమ కథ సన్నివేశాలు, హీరోకు కుటుంబ సభ్యులకు మధ్య జరిగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని తెలిపారు. నగరంలోని ఆర్‌కె ఇంజనీరింగ్ కాలేజ్‌తో పాటు తిరుపతి, నెల్లూరు, గుంటూరు ప్రాంతాల్లో చిత్ర ప్రమోషన్ నిర్వహించామని అందరి నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు.

ఏడాది గడుస్తున్నా స్థలం కేటాయించలేదు...

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఇఒ భ్రమరాంబ తమను అనేక ఇబ్బందులకు గురిచేశారని హోటల్ నిర్వాహకుడు బుద్ధా దివాకర్, బుద్ధా భాస్కరరావులు వాపోయారు. కనకదుర్గానగర్ సమీపంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2021లో అర్జున వీధి రోడ్డు మొదట్లో దేవాలయానికి చెందిన పాత అన్నదాన క్యూ లైను స్థలంలో దుర్గగుడి అధికారులు హోటల్ నిర్వహణకు బహిరంగ వేలం నిర్వహించారని తెలిపారు. దాని నిమిత్తం నెలకు రూ.1.30 లక్షలు అద్దెను చెల్లించేందుకు టెండరు వేసిన తరువాత దేవస్థానం వారు రూ.16 లక్షలు ముందస్తుగా కట్టించుకున్నారని చెప్పారు. తమకు కేటాయించిన స్థలం ముందు రోడ్డుపై ఆక్రమిత షాపులు ఉన్నాయని, వాటిని తీయించి తమకు స్థలం కేటాయించాలని కోరామన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కనకదుర్గా నగర్‌లో నూతనంగా నిర్మించిన షాపుల వద్ద స్థలాన్ని కేటాయించి, లోపలికి వచ్చే దారిని మూసివేయడం అన్యాయమన్నారు. తమకు కేటాయించిన స్థలంలో దేవస్థానం అధికారులు ఇబ్బందులు లేకుండా తమ వ్యాపారం సాగేలా సహకరించాలని, ఇఒ భ్రమరాంబ ఆఫీసు ఎదుట ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వృత్తిపరంగా ఉన్న వారందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యల సాధన సాధ్యమౌతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తొలి వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం విజయవాడ ప్రగతినగర్ సుజనా భవన్‌లో జరిగిన మహాసభకు అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్కే నాగూర్ అధ్యక్షత వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అబ్దుల్ షరీఫ్ (సీనియర్ బాషామేస్త్రి) తొలుత అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ వల్ల చేతివృత్తుల వారు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోమొబైల్ రంగానికే తలమానికంగా ఉన్న విజయవాడ ఆటోనగర్‌ని సైతం నగరం నుంచి మార్చివేయాలని చూస్తుందని, అలాంటి సమయంలో అమరావతి కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మెకానిక్స్ పట్ల పోలీసుల వేధింపు చర్యలను నిలిపివేయాలని కోరారు. నగర వ్యాప్తంగా ఉన్న కార్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ నూతనంగా షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు డ్వాక్రా గ్రూపు సభ్యులకు, పేదలకు అమలు చేస్తున్న పథకాల మాదిరిగా ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరీదు శివరామకష్ణ, అసోసియేషన్ గౌరవ సలహాదారులు, సీనియర్ జర్నలిస్టు కొండా రాజేశ్వరరావు, అసోసియేషన్ కార్యదర్శి షేక్ సుభాని, కోశాధికారి కె సతీష్, ఉపాధ్యక్షులు అబ్దుల్ హాది, అబ్దుల్ రౌఫ్ భాషా , సహాయ కార్యదర్శులు ఎండి కరిముల్లా,వి నాంచారయ్య, కార్యవర్గ సభ్యులు ఏ సుబ్బారావు, ఎండీ రఫీ, ఎండీ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'రాయల్ ట్రస్ట్' సహకారం



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో పాటు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులను అభ్యసించడం ద్వారా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఆదివారం కలెక్టర్ పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్య రంగం అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు తోడు దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. పేద బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలలో ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారన్నారు. వారికీ మరింత సహకారం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్దే ప్రధాన ఆశయంగా సేవలందిస్తున్న రాయల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. రాయల్ ట్రస్ట్ చైర్మన్ పి.పుల్లయ్య మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు సివిల్ సర్వీసెస్, ఇతర పోటీ పరీక్షలకు హాజరైయేందుకు శిక్షణ పొందేలా వసతితో కూడిన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొండాడ గ్రూప్స్ సంస్థ చైర్మన్ బి.రాఘవేంద్రరావు, వెస్టిన్ కాలేజీ డైరెక్టర్ కె.దుర్గాప్రసాద్, రాయల్ సర్వీసెస్ ట్రస్ట్ కార్యదర్శి గుండపు చంద్రశేఖర్, జి.రామారావు, రాయల్ క్లబ్ జాతీయ అధ్యక్షులు సుంకర కృష్ణ, ఫౌండర్ మిరియాల వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి శివరామకృష్ణ, రవిశెట్టి కొండలరావు పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న డిజిపి

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని దుర్గమ్మను రాష్ట్ర డిజిపి కసిరెడ్డి వెంకటరాజేంద్రనాథ్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం డిజిపి అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి ఆదివారం యాత్రికులు పోటెత్తారు. కార్తీక మాసం ఆదివారం కావడంతో నగరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి.

సంస్థ పురోభివృద్ధిలో కీలకపాత్ర

అమరావతి హెచ్‌ఆర్ చాప్టర్ వార్షికోత్సవంలో నిపుణులు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: యాజమాన్యాలకు కుడి భుజంగా ఉంటూ పనిచేస్తున్న ఉద్యోగాల అవసరాలను గుర్తిస్తూ సమస్త పురోభివృద్ధిలో హెచ్‌ఆర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని పలువురు హ్యూమన్ రిసోర్స్ పర్సన్ నిపుణులు అభిప్రాయపడ్డారు. అమరావతి హెచ్‌ఆర్ చాప్టర్ ఆరవ వార్షికోత్సవాన్ని నగరంలోని ఓ హోటల్లో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అమరావతి హెచ్‌ఆర్ చాప్టర్ ఫౌండర్, అధ్యక్షుడు రవితేజ తెల్లం అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ సంస్థలకు చెందిన హెచ్‌ఆర్ సీనియర్ మేనేజర్లు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పెషల్ ప్యానల్ డిస్కషన్‌లో సంస్థలో హెచ్‌ఆర్ విధులు, వారి పాత్ర అనే అంశంపై పలువురు నిపుణులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఏ కార్పొరేట్ సంస్థలోనైనా మానవ సంబంధాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంటాయన్నారు. ఉద్యోగస్తులు ఎంపిక సమయంలో అనేక రకాల విజ్ఞాన నైపుణ్యం, శక్తిసామర్థ్యాలు, పరిశీలించి హెచ్‌ఆర్‌లు ఉద్యోగులను ఎంపిక చేస్తారన్నారు. పనిచేస్తున్న ప్రదేశంలో ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు సంస్థను లాభాల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత వీరిపైనే ఉందన్నారు. ఉద్యోగుల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, సంస్థ లక్ష్యాలను, ఆశయాలను సాధించేందుకు అందరినీ ఏకతాటిపైకి సమన్వయంతో తీసుకురావడంలో వీరి బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. అమరావతి చాప్టర్ అధ్యక్షుడు రవితేజ తల్లం మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం ఏర్పడిన అమరావతి హెచ్‌ఆర్ చాప్టర్ అంచలంచెలుగా అభివద్ధి చెంది మొదట 10 సభ్యులతో మొదలైన ఈ ప్రయాణం వివిధ దశలను దాటుకుంటూ నేడు 300కు పైగా సభ్యులను కలిగి



ఉందన్నారు. శ్రీకాకుళం నుండి తడ హద్దుల వరకు అన్ని పట్టణాలను పరిశ్రమలను కలుపుకుని వివిధ సంస్థల్లో పని చేస్తే హెచ్‌ఆర్ ఉద్యోగులను ఏకతాటిపైకి నడిపించే వ్యవస్థని అమరావతి చాప్టర్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు కెమికల్స్ హెచ్‌ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్, ఎంఎల్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ సీనియర్ మేనేజర్ హెచ్‌ఆర్ బి.బాబురావు, తెనాలి డబుల్ హార్స్ గ్రూపు జనరల్ మేనేజర్ పి.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.